పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## వాహనదారులపై అనధికారికంగా ఉన్న ప్రెస్, పోలీసు స్టిక్కర్లను తొలగించిన పోలీసు



తిరుపతి/పెన్ పవర్/జూన్ 25 : జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్., గారి ఆదేశాలతో ట్రాఫిక్ డిఎస్పి శ్రీ రామకృష్ణ చారి పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్ వేసుకున్న వాహనదారుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రెస్, పోలీస్ స్టిక్కర్ వేసుకుంటే అలాంటి వారిపై చర్యలు తీసుకొనబడతాయి. అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్లు వేసుకున్న ప్రెస్-2 వాహనాలు, పోలీసు 9 మంది వాహనదారులకు మొదటి తప్పు గా పరిగణలోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. తిరుపతి జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై ప్రెస్, పోలీస్ అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు సమాచారం రావడం జరిగినది. ప్రెస్, పోలీస్ విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్టపరపరంగా నేరం. ఇక నుండి ఎవరైన ప్రెస్, పోలీసు స్టిక్కర్స్ గుర్తింపు కార్డులు లేకుండా వేసుకుని తిరిగే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. పోలీసు వారు నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్





**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 25 :** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాలు మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా చిత్తూరు కలెక్టరేట్ లో ఉన్న ఈవీఎం గోడౌన్ ను బుధవారం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు జిల్లా కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, భద్రతను కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ పర్యటన చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రాజకీయ పార్టీ ప్రతినిధులుగా టి.డి.పి-సురేంద్ర కుమార్, బిజెపి-అట్లూరి శ్రీనివాసులు, వైస్సార్-ఉదయం కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ-పరదేశి, సిపిఎం - గంగరాజు, జనసేన- యశ్వంత్ , ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేంద్ర మరియు కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది మనోజ్ కుమార్, ఉమాపతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా పని చేయాలి

### - 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
### - నంద్యాల పట్టణంలో అవగాహన ర్యాలీ
### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూన్ 25 :** నంద్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ప్రజలందరిలో చైతన్యం తీసుకువచ్చేలా అవగాహన ర్యాలీ నిర్వహించాలన్నారు. స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ నుంచి సంజీవనగర్ గేటు వరకు వెళ్లి తిరిగి ఎస్పిజి గ్రౌండ్ వద్దకు ర్యాలీ చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ర్యాలీ అనంతరం పాల్గొన్న వారందరితో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ, పోలీస్ శాఖ, ఎక్సైజ్, వైద్యారోగ్య, ఐసిడిఎస్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కమిషనర్లు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొంటారన్నారు. అలాగే జిల్లా లోని డివిజన్ మరియు మున్సిపాలిటీలలో కూడా అవగాహన ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ ర్యాలీ విజయవంతానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు కలెక్టర్ పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా ఏఐ సేవలు

### గూగుల్ వైస్ ప్రెసిడెంట్ తోట చందుతో ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి : పెన్ పవర్ ప్రతినిధి జూన్ 25 :** శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి కూడా ఏఐ టెక్నాలజీ ద్వారా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గూగుల్ వైస్ ప్రెసిడెంట్ తోట చందును కోరారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన ఆయన్ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం గురించి ఆయనకి వివరించారు. ఇక్కడ భక్తుల తాకిడి, రాహుకేతు పూజలు తదితర వాటి గురించి ఆయనతో కలిసి చర్చించారు. ఆలయంలో రాహుకేతు పూజలు చేసుకొన్న తరువాత తోట చందుతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకన్న స్వామి దర్శన భాగ్యం కోసం భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా తిరుమల తిరుపతి దేవస్థానం ఏఐ టెక్నాలజీ వినియోగించేందుకు చర్యలు ప్రారంభించింది. కొన్ని నెలల క్రితం టిటిడి ఈవో శ్యామలారావు ఇతర అధికారులు ఈ మెషిన్ ట్రయల్ సైతం చెక్ చేశారు. దీన్ని వారం రోజుల పాటు ప్రయోగాత్మకంగా అమలు సైతం చేశారు. ఈ ప్రక్రియ విజయవంతం అయితే త్వరలో దీనికి ఆమోదం తెలపనున్నారు. తిరుమలలోని కంపార్ట్మెంట్లు, ప్రవేశం, బయటకు వచ్చే మార్గాల మధ్య ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. క్యూలైన్లలో రద్దీని తగ్గించి, భక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనం కల్పించాలనేది టీటీడీ లక్ష్యం. క్యూలైన్లలోకి వచ్చే భక్తుల వివరాలను ఏఐ కెమెరాలు సేకరిస్తాయి.. సర్వదర్శనం, స్లాటెడ్ దర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం చేసుకునే భక్తుల వివరాలను లెక్కిస్తారు. అలాగే అదనంగా క్యూలైన్లలో తరువాయి 4లో..

# పిజిఆర్ఎస్ పెండింగ్ వినతులపై దృష్టి సారించండి

### మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూన్,25 :** పిజిఆర్ఎస్ పెండింగ్ వినతులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులతో డిఆర్ఓ నరసింహులుతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి అర్జీని ఆమూలాగ్రం పరిశీలించి నాణ్యతతో వారి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. సమస్యల పరిష్కారం పై అర్జీ దారుల నుండి నేరుగా ప్రభుత్వం ఫీడ్బ్యాక్ ను సేకరిస్తోందని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గమనించి చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలన్నారు. గురువారం రాష్ట్రస్థాయిలో మాదక ద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారన్నారు. జిల్లాలో కూడా జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలను నిర్వహించాలన్నారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు, మండల కేంద్ర ఎంపీడీవోలు స్థానిక ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. అలాగే జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో సంబంధిత ఎన్జీవోలను సైతం ర్యాలీలో భాగస్తులుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం 04.30గంటల నుండి 05.30 గంటల వరకు నిర్వహించాలన్నారు. ఈ ర్యాలీలో పదవ, ఇంటర్మీడియట్, కళాశాలల విద్యార్థినీ తరువాయి 4లో..

# వ్యక్తిగత భద్రత దృష్ట్యా వాహనాల తనిఖీ



**అలిపిరి పెన్ పవర్ జూన్ 25 :** తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు ఈరోజు 25-6-2025 సాయంత్రం అలిపిరి టోల్గేట్ వద్ద ద్విచక్ర వాహ నదారులపై వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. వాహనదారుల వ్యక్తిగత భద్రతా దృష్ట్యా ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది. తిరుమలకు వెళ్లే వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలి వర్షంలో వాహనం స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, ఆంజనేయ వర్మ మరియు తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి ప్రసాద్ వారి సిబ్బంది పాల్గొన్నారు. 85 మోటార్ వాహనాలపై హెల్మెట్ ధారణ చేయని కారణంగా వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది. రహదారి భద్రతలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ తెలియజేశారు. హెల్మెట్ దారుణ బాధ్యతాయుతంగా ఉండాలని మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు. అపరాధ రుసుం కింద 80 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది.





# మామిడి రైతులకు న్యాయం చేయడమే ధ్యేయం

### - రాష్ట్ర ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు
### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**గంగాధర్ నెల్లూరు, పెన్ పవర్ జూన్ 25 :** మామిడి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు, మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని గంగాధర నెల్లూరులోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ, గుడిపాల మండలంలో ఫుడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గుజ్జు పరిశ్రమ, చిత్తూరు అర్బన్ పరిధిలో శ్రీరామ్ ఫుడ్ గుజ్జు పరిశ్రమను పరిశీలించారు అక్కడ రైతులకు, అధికారులకు, పలు సూచనలు జారీ చేశారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఆయా గుజ్జు పరిశ్రమల వద్ద రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తోతాపురి రకం మామిడి చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గంగాధర్ నెల్లూరులోని జైన్ పరిశ్రమ వద్ద పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఈ రోజు స్టేట్ లెవల్ నుంచి రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు గారు రావడం జరిగింది. మామిడికాయలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఆన్లైన్ ద్వారా సంబంధించిన అధికారులుపరిశీలించుచున్నారు. మామిడికాయ కొనుగోలు ధరలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉన్నదని తెలిపారుఈరోజు జైన్ ఫ్యాక్టరీని చూస్తే యూనిట్ 1కి 600 మెట్రిక్ టన్నులు, యూనిట్ 2కి 600 మెట్రిక్ టన్నులు చూస్తున్నారు. సుమారుగా 200 ట్రాక్టర్స్ ప్రతిరోజు లోపలికి వెళ్లి రావడం జరుగుతుంది. రైతులకు టోకెన్ ఇచ్చి పంపిస్తున్నాం. సుమారుగా జిల్లాలో చూస్తే 35% నుండి 40 శాతం హార్వెస్ట్ చేయడం జరుగుతోంది. ఈ నెల ఆఖరి కంతా 50 శాతం హార్వెస్ చేయడం జరుగుతోంది. మరియు జూలై మొదటి వారం తర్వాత 60% అయిన తర్వాత కొద్దిగా లోడ్లు తగ్గుతుందని, ఈ సంవత్సరం కొన్ని సమస్యలు తలెత్తడం జరిగింది, ఈ సమస్యలు అన్ని జిల్లాల్లో తలెత్తడం జరిగింది. మన జిల్లానే కాకుండా తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రతిచోట చూస్తే రెండు టన్నులు, మూడు టన్నులు వస్తే ఈసారి 5 టన్నులు రావడం వల్ల అది కాకుండా పాత టన్నులు కూడా ముందుకు సాగకపోగా తరువాయి 4లో..

### యువత భారత రాజ్యాంగంపై

# అవగాహన కలిగి ఉండాలి

### - సెట్కూరు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్




**కర్నూలు పెన్ పవర్ జూన్ 25 :** జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖలు డాక్టర్స్ కాలనీ లోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో సంవిధాన్ హత్య దివస్ ను పాటించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెట్కూరు కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వేణుగోపాల్, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖ అధికారి శ్రీమతి విజయ గారు, రిటైర్డ్ అధ్యాపకులు రమేష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ ఎమర్జెన్సీ విధించడం అనే తప్పిదం కారణంగా శ్రీమతి ఇందిరాగాంధీ గారు తన ప్రాబల్యాన్ని కోల్పోవలసి వచ్చిందని తెలిపారు. సెట్కూరు సిఇఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) 1975 జూన్ 25 నుండి అమలులోకి వచ్చి 1977 మార్చి 21న 1977 మార్చి 21 వరకు, అంటే 21 నెలల పాటు కొనసాగిందని తెలిపారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25న సంవిధాన్ హత్య దివస్ గా జరుపుకోవాలని కేంద్రం ప్రభుత్వం గెజిట్ను విడుదల చేసి నదని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితి సమయంలో ఎన్నో బాధలు అనుభవించిన వారిని స్మరించుకునే ఉద్దేశంతో, రాజ్యాంగ తరువాయి 4లో..

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిపిఆర్ఓ



**నంద్యాల జిల్లా, పెన్ పవర్ జూన్ 25 :** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి(డిఐపిఆర్ఓ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్.పురుషోత్తం బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన డిఐపిఆర్ఓకు కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తూ సమాచార శాఖ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## క్షయ(టిబి) వ్యాధి లేని భారతదేశంకు కృషి చేయండి

### అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ ఆరాధన పట్నాయక్

**కర్నూలు , పెన్ పవర్ జూన్ 25 :** క్షయ (టిబి) వ్యాధి లేని భారతదేశము కొరకు కృషి చేయవలసిందిగా అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ ఆరాధన పట్నాయక్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను కోరారు. బుధవారం సాయంకాలం శ్రీమతి ఆరాధన పట్నాయక్ అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ వారి ద్వారా ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి టిబి ముక్త్ భారత్ కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా టిబి వ్యాధిని గుర్తించడానికి గాను ప్రచార వ్యూహం జూన్ రెండో తారీకు నుండి మొదలైనదని దీనిని 100 రోజులపాటు కొనసాగించి నిర్వహించడం చేయాలని ,అందులో భాగంగా మొదటి దశలోనే టిబి ఉండొచ్చు అన్న అనుమానం వచ్చినవారికి వెంటనే సరైన మందులు అందజేయాలని, అలాగే పోర్టబుల్ ఎక్రే మిషన్ మరియు న్యూక్లి ఆసిడ్ అప్లికేషన్ టెస్ట్ (నాట్) ద్వారా పరీక్షలు నిర్వహించి టిబి ని గుర్తించిన వెంటనే వారికి ఆరు నెలల పాటు మందులు మరియు మంచి పోషకాహారం నిక్షయ పోషణ యోజన ద్వారా అందజేయాలని కోరారు. టిబి వ్యాధి ముందస్తు గుర్తింపుకొరకు ప్రజలను , స్వచ్ఛంద సంస్థలను విద్యార్థులను మరియు 23 ప్రభుత్వ విభాగాలను చైతన్యపరిచి మైనింగ్ ప్రాంతాలు, పట్టణ మురికివాడలు, గిరిజన ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు మొదలైన వాటిపై దృష్టి పెట్టి వ్యాధి ఉన్న వ్యక్తులను గుర్తించాలని వారి వల్ల ఇతరులకు వ్యాధి సోకకుండా వారికి పరిశుభ్రత పై అవగాహన కల్పించి వారు ఎల్లప్పుడూ మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచి పోషక ఆహారం నిశ్చయ పోషణ యోజన ద్వారా అందించే చర్యలు మరియు మందులు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు. టిబితో పాటు మధుమేహం,లివర్ ,కిడ్నీ వ్యాధి, హెచ్ఐవి మరియు ఏ ఇతర వ్యాధితో బాధపడుతున్న వారిని ఆసుపత్రిలో చేర్పించి వారికి ప్రత్యేకమైన చికిత్స అందజేయాలని తెలియజేశారు. జిల్లా స్థాయి కాల్ సెంటర్ ద్వారా చికిత్స పూర్తయిన తర్వాత 2 సంవత్సరాల పాటు టిబి చరిత్ర ఉన్న వారందరినీ ఫాలో-అప్ చేయాలని కోరారు. టిబి వ్యాధి మరణాలను తగ్గించడానికి పోషకాహారము మరియు మందులు అందించి వ్యాధి నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లాలో ఉన్న దాదాపు 2500 మంది టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ మరియు సరియైన మందులు అందజేసే చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ శాంతికళ ను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి సర్టిఫికెట్ మరియు ప్రజా ప్రతినిధులతో సన్మాన కార్యక్రమాలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు చేశారు.

## షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### - ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 25 :** షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక / గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి పూర్తిగా అందించాలని, ఇందులో ఎప్పటికప్పుడు పురోగతి ఉండాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో ఎంత లక్ష్యం ఇచ్చారు, ఈ ఏడాది కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించాలని, దానిని సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డులను ఎస్సీ లబ్ధిదారులకు లక్ష్యం మేరకు ఇవ్వాలని, స్త్రీ నిధి కింద మహిళలకు రుణాలు అందజేయాలన్నారు. ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద అన్ని పథకాలను అమలు చేసి దేశస్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఈజిపి రుణాలకు సంబంధించి యూనియన్ బ్యాంక్ పరిధిలో సక్రమంగా మంజూరు చేయడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా జీఎం డిఐసి మానిటర్ చేయాలన్నారు. జిల్లాకు కేటాయించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లను పూర్తి స్థాయిలో వచ్చేలా చూసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడీ నాగమణి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్



**కాణిపాకం/పెన్ పవర్/జూన్ 25 :** ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ కుటుంబ సమేతంగాబుధవారంస్వామివారి దర్శించుకున్నారు,వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు.

## రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలి

### - మైదుకూరు నియోజకవర్గ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్




**మైదుకూరు పెన్ పవర్ జూన్ 25 :** రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలి. సీజ్ చేసిన ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు. ఏ గ్రామంలో అయినా రిజిస్ట్రేషన్, అగ్రిమెంట్ లేకుండా విత్తనాలను విక్రయిస్తే సంబంధిత వ్యవసాయ అధికారులు సిబ్బందిపై చర్యలు తప్పవు. మైదుకూరులో పాల ఉత్పత్తి ఎక్కువగా కలదు.పశు సంవర్ధక శాఖ ద్వారా పాల ఉత్పత్తి పెంపునను అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోండి. బ్యాంకుల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు పాడి పశువుల కొనుగోలుకు రుణ మంజూరు కు చర్యలు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు అయ్యే పథకాలుపై అవగాహనకు గ్రామ, మండల స్థాయి లో ప్రత్యేక డ్రైవ్లో భాగంగా సదస్సుల నిర్వహణ అలకనూరు ప్రాజెక్ట్ పూర్తికి చర్యలు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను సద్విని యోగం చేసుకొని ఇరిగేషన్ శాఖలో మైనర్, మేజర్ రిపేరు పనులకు చర్యలు. విద్యార్థులకు ప్రతి పాఠశాలలో రుచికరమైన భోజనం అందించుటకు ప్రభుత్వం చర్యలు. తల్లికి వందనంనకు సంబంధించి నమోదులో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు. విద్యార్థులకుపాఠ్య పుస్తకాలు అందజేశాం. విద్యావ్యవస్థలో ఉన్నచిన్న పాటి సమస్యలను పరిస్కరిస్తాం. వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్లు,అధికారులు, సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలి. ప్రజల ఆరోగ్య సంరక్షణ కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత. గ్రామాలలో పిహెచ్ సిలలో, మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వంద శాతం మందులు అందుబాటులో కలవు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అధునాతన వైద్య సదుపాయాలతో ప్రభుత్వ ఆసుపత్రులలో కలవు..వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.



## జీవితంలోని అనేక కలతలకు, చింతలకు కారణం వాటి పట్ల మన వైఖరేనని మనం ఎప్పుడైనా ఆలోచించామా?

### - సేకరణ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పెన్ పవర్ - చేరెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**కడప పెన్ పవర్ జూన్ 25 :** నెపోలియన్ అనేక రాజ్యాలను జయించి, అక్కడి నుండి దోచుకున్న సంపదతో ఫ్రాన్స్‌కు తిరిగి వస్తున్న సమయం అది. అతని సైన్యం అనేక ప్రాంతాల నుండి దోచుకున్న నిధులను తీసుకువెళ్తోంది. వీటిలో కొన్ని గాడిదలపై, మరికొన్ని గుర్రాలపై, మరికొన్ని నిధి సంచులను సైనికులు తమ వీపులపై మోసుకెళుతున్నారు. అలాంటి సంచిని తన వీపుపై మోస్తున్న ఒక సైనికుని మనసులో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉన్నాయి. ఈ భారమంతా తాను ఎందుకు మోస్తున్నాడా అని ఇలా ఆలోచిస్తున్నాడు, 'ఈ సంచి చాలా బరువుగా ఉంది, దానిలో ఏముందో నాకు తెలియదు. నాకు చాలా ఆకలిగా కూడా ఉంది. ఈ చలిలో నడవడం చాలా కష్టంగా ఉంది. ఆకలితోనూ, దాహంతోనూ ఇలాగే వెళ్తూవుంటే నేను తొందర్లో చనిపోతాను.' అలసిపోయి, తన స్వంత ఆలోచనల్లో మునిగిపోయి ఉన్న ఈ సైనికుడిని చూసి, నెపోలియన్ ఇలా అడిగాడు, "ఈ సంచిలో ఏముందో తెలుసా?" దానికి ఆ సైనికుడు, "అయ్యా, నేను ఏమి మోస్తున్నానో నాకు తెలియదు." నెపోలియన్ సంచి తెరిచి చూడమన్నాడు.

సైనికుడు తన సంచి నిండా దోచుకున్న నిధిలోని బంగారం, విలువైన ఆభరణాలు కనిపించాయి.

నెపోలియన్ ఇలా అన్నాడు,"ఈరోజు నుండి, ఇదంతా నీదే, తీసుకో" అన్నాడు. కొద్ది క్షణాల క్రితం బరువుగా ఉన్న సంచిని మోసుకెళ్తునందుకు తనను తాను తిట్టుకుంటున్న సైనికుడు....

ఆ సంచిలో బంగారం, విలువైన ఆభరణాలు ఉన్నాయని తెలియగానే అతని వైఖరి వెంటనే మారిపోయింది. శరీరమంతా ఆనందం వ్యాపించి, ఒక్కసారిగా అతనికి ఎంతో బలం, చురుకుదనం వచ్చినట్లు అనిపించింది. ఇప్పుడు ఆ సైనికుడు ఇంటికి చేరుకునే తొందరలో ఉన్నాడు. అలసట అంతా పోయి, ఊహించలేనంత వేగంగా పరిగెడుతు న్నాడు. మన సానుకూల దృక్పథం జీవితం పట్ల అనంతమైన శక్తిని ఎలా తీసుకురాగలదో చూస్తే ఆశ్చర్యంగా ఉంటుంది, అదే దృక్పథం ప్రతికూలంగా ఉంటే, అది మన జీవితాన్ని ఎంతో నిస్సత్తువగా మారుస్తుంది. మన వైఖరి మన ప్రాపంచిక జీవితాన్ని మాత్రమే కాకుండా మన ఆధ్యాత్మిక జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. చదువు విషయంలోనూ అంతే, చదువు పట్ల ఉత్సాహం ఉన్న పిల్లలు, చదువంటే ఎలాంటి ఉత్సాహం లేని పిల్లల వైఖరిలో ఎంత తేడా ఉంటుందో మనం గమనించవచ్చు. ప్రపంచాన్ని సరైన దృక్కోణం నుండి చూడటానికి, సరైన దృక్పథాన్ని పెంపొందించుకోవడం మనకు చాలా సహాయపడుతుంది. ఏదైనా పని పట్ల మనం కృత్రిమంగా నవ్వును, ఆనందాన్ని వ్యక్తం చేస్తే క్రమంగా ఈ కృత్రిమ ఆనందం మన సహజ ఆనందంగా మారే అవకాశం కూడా ఉంటుంది. మన ఉత్సాహం, ఆనందం బలమైన గాలిలా వ్యాపిస్తాయి. మన సానుకూల ఆలోచన అందరినీ ఆకట్టుకుంటుంది. మన వైఖరి యొక్క వ్యక్తీకరణమే మన జీవితం. వివిధ పరిస్థితులలో ఒక మనిషి చేసే అన్ని కార్యకలాపాలలో సరైన వైఖరి వ్యక్తీకరణమే మనిషి యొక్క సమతుల్య మానసిక స్థితి. విస్తృత కోణంలో, ఇది అతని స్వభావం యొక్క ప్రతిబింబం.

**లాలాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

## బీజేపీ నేత కేరళ రాష్ట్ర పార్టీ కో-ఇంచార్జ్ అపరాజిత సారంగి స్వాగతం పలికిన కోలా ఆనంద్





**శ్రీ కాళహస్తి :పెన్ పవర్ ప్రతినిధి జూన్ 25 :** తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో పార్లమెంట్ సభ్యురాలు, కేరళ రాష్ట్రానికి పార్టీ కో-ఇంచార్జ్ అపరాజిత సారంగి, కోలా ఆనంద్ ఘనంగా స్వాగతం పలుకడం జరిగినది. దేశాన్ని చీకట్లోకి, నెత్తి వేసిన "ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు" పూర్తి అయిన సందర్భంగా, తిరుపతిలో జరగనున్న మేధావుల సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యురాలు మరియు బిజెపి కేరళ స్టేట్ కో - ఇంచార్జ్ "శ్రీఅపరాజిత సారంగి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయము నందు భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తో కలిసి ఆత్మీయ స్వాగతం తెలియజేసి, అనంతరం శ్రీకాళహస్తి కలంకారి వస్త్రంతో సత్కరించి ఘనంగా స్వాగతం పలుకడం జరిగింది. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పురాష్కారాలు



**తడ,పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 25 :** సూళ్లూరుపేట ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో తడ బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయులు సురేశ్ బాబు,ప్రధాన ఉపాధ్యాయురాలు హరిత,ఉపాధ్యాయురాలు మాధవి,రమాదేవి సమక్షంలో సంస్థ ప్రతినిధులు మన్నెముద్దు చంద్రబాబు,అలవల భాస్కరరావు,విరత్నబాబు,చందా కృష్ణయ్య,కే నరేష్,మన్నెముద్దు శ్రీనివాసులు, డివిజనల్ విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ప్రతిభా పురస్కారం అందుకున్న వారిలో తడ మండలం ప్రథమ స్థానం తొండా వర్షిణి 5116/-,తుమ్మూరు మేఘన మండల ద్వితీయ స్థానం 4116/- ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడ నుండి పాఠశాల ప్రథమ స్థానం నేంద్రంబాకం వెంకటేష్ 3116/- పాఠశాల ద్వితీయ స్థానం షేక్ రెహాన్ 2116/-, ప్రతిభ కనబరిచిన మరో 10 మంది 1116/- చొప్పున,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నమాంబట్టు నుండి మండల ద్వితీయ స్థానం నల్లపాటి వర్షిత 4116/- పాఠశాల ద్వితీయ స్థానం మన్నె శ్రావ్య 2116/- పాఠశాల స్థానం కామిరెడ్డి కార్తీక్ రెడ్డి 1116/-,ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ తడ అక్కంపేట నుండి మండల తృతీయ స్థానం పులి కమల కుమారి 3116/-, పాఠశాల ద్వితీయ స్థానం సదల లక్ష్మీ దీపక్ 2116/-, పాఠశాల తృతీయ స్థానం కుప్పంపాటి మనోజ్ 1116/-, ఆవులపాటి మనోహర్ సోనాక్షి 1116/-,వాటంబెడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రథమ స్థానం మేదిపాలెం నిత్యశ్రీ కి 3116/- రూపాయలు అందజేయడం జరిగింది. సులూరుపేట (బాలురు-బాలికల రెండు పాఠశాలలు) మంగళ పాడు, కోట పోలూరు, తడ(బాలూరు-బాలికలు 2 పాఠశాలకు), మాంబట్టు, అక్కంపేట, వాటంబెడు...మొత్తం తొమ్మిది పాఠశాలలకు గాను రూ.1,05,844 బహుమతులు అందిస్తున్నట్టు ఎం.ఎం.చంద్ర బాబు పేర్కొన్నారు. చేయి చేయి కలుపుదాం,అందరికీ చేయూత నిద్దాం, అందరిని ప్రేమిద్దాం,అందరి ప్రేమను పొందుదాం. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, సూళ్లూరుపేట ఆచార్య భరద్వాజ సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండాలి



**తిరుపతి పెన్ పవర్ జూన్ 25 :** కలెక్టర్ వారి కార్యాలయం మీటింగ్ హాల్ నందు రాష్ట్ర రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీ వారిచే జిల్లా రెవెన్యూ అధికారి వారిచే సమావేశం నిర్వహించబడిన ది ఈ సమావేశంలో డిఆర్ఓ గారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో రేషనేలైజేషన్ గురించి చర్చించడం జరిగింది. అనగా ప్రతి పోలింగ్ కేంద్రం నందు 1200 మంది ఓటర్లు మాత్రమే ఉంటారని డిఆర్ఓ తెలియ జేశారు. ఎన్నికల విభాగపు పర్యవేక్షకులు డిటి ఉషారాణి సీనియర్ అసిస్టెంట్లు వెంకటరమణ చంద్రకళ మరియు పవన్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 25 :** గురువారం రాష్ట్రస్థాయిలో మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర రాజధాని నుండి ప్రారంభిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సుమత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు జిల్లాలో కూడా జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలను నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయిలో రేపటి రోజు 3.15 నిమిషాలకు గాంధీ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించడంజరుగుతుందని పై ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్జీవోలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, కళాశాల విద్యార్థులు పాల్గొంటారు, పట్టణ పుర ప్రముఖులు, మహిళలు, జిల్లాలోని అన్ని శాఖలు అధికారులు తదితరులు పాల్గొంటారనిపై ప్రకటనలో తెలిపారు.

## ఒంగోలు అదనపు ఎస్పీకి ముక్కోటి తీర్థ ప్రసాదాలు అందజేసిన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు



**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి జూన్ 25 :** ప్రకాశం జిల్లా, ఒంగోలు అదనపు ఎస్పీ నాగేశ్వరరావుకు బుధవారం ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు ముక్కంటి ప్రసాదాలు అందచేశారు. ఒంగోలులోని కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావును కోటేశ్వరబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేయాలని అదనపు ఎస్పీ నాగేశ్వరరావును కోరారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్ షేక్ ఫజులుల్లా



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 25 :** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లో బుధవారం జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పరిశీలించారు. ప్రతి నిత్యం ఉదయం 5 గంటలకే మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుధ్య కార్మికుల చేపడుతున్న పనులను పరిశీలించి, పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పట్టణ ప్రజలు పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని కోరారు.తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి తమ ఇళ్ల వద్దకు వచ్చే పరిస్థితి కార్మికులకు అందించాలని సూచించారు. చెత్తాచెదారాలను డ్రైనేజీ కాలవల్లో వేయకూడదన్నారు.పట్టణ ప్రజలు అవగాహన లేకుండా డ్రైనేజీ కాలవల్లో చెత్తను వేయడం వల్ల మురుగునీరు పారే వీలు లేకుండా పోతుంది అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఆయన వెంట సచివాల సిబ్బంది పెంచల రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పొలం కౌలు తీసుకున్న రైతులు విధిగా కౌలుకార్డులు పొందాలి



**బెస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 25 :** బేస్తవారిపేట మండలంలోని సలకలవీడు మరియు కలగోట్ల గ్రామాలలో బుధవారం బేస్తవారిపేట వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలోపొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ కౌలుకు పొలం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని తెలియజేసినారు. కౌలు కార్డులు తీసుకున్న రైతులకు భవిష్యత్తులో ఈ పంట నమోదు అనుకోని పరిస్థితుల వలన పంట నష్టం జరిగితే పంట నష్ట పరిహారం కౌలుకు పొలం సాగు చేస్తున్న కౌలుదారులకు చెందుతుందని తెలియజేసినారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రకాశం జిల్లా కు మినుము, కంది, సజ్జ, వరి, ఎండుమిరప,మరియు నువ్వు పంటలు ఎంపిక చేయడం జరిగిందని తెలియజేసినారు. కావున ఈ పంటలు వేసిన ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం నందు మీసేవ సెంటర్ల నందు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాల వలన వంట నష్టం సంభవించిన పంట భీమా నష్టపరిహారం అందజేయబడుతుందని అబ్దుల్ రఫీక్ తెలిపారుతెలియజేసినారు.ఈ కార్యక్రమం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ ఆది గణేష్ ,రైతు సేవ కేంద్రం సిబ్బంది, వి ఏఏ టీ రమణారెడ్డి ,సలకలవీడు, కలగొట్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పని భారంపై స్పష్టత ఇవ్వాలి



**శ్రీకాళహస్తి రూరల్ : పెన్ పవర్ ప్రతినిధి జూన్ 25 :** ఏర్పేడు మండలంలో సచివాల యాలను విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా అధిక పనిభారం ప్రమోషన్స్ లేకపోవటం బదిలీలపై స్పష్టత' లేకపో వటంపూ మండల పరిషత్ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 నుంచి మండలంలో విధులు నిర్వహి స్తున్నట్లు వివరించారు. గ్రామంలో పంచాయతీరాజ్, నీటి సరఫరా, స ర్వశిక్షా అభియాన్ గృహానిర్మాణ సంస్థలకు సంబంధించిన ఇంజనీరింగ్ పనులను క్షేత్రస్థాయిలో చేస్తున్నట్లు వివరించారు. ఇవి కాక పలుసర్వేలు, బిఎల్ద డ్యూటీలను కూడా తమ చేతనే చేయిస్తున్నారని వారి బాధలను వివరించారు. 6 సంవత్సరాల సర్వీసు ముగిసినా ప్రభుత్వం తగిన ప్రమోషన్లు కానీ ఉద్యోగ భద్రత లేదన్నారు. ఇటివల ప్రభుత్వం తీసుకొచ్చిన రేషనైలేజేషన్లో భాగంగా రెండుమూడు సచివాలయాలను విలీనం చేసారన్నారు. ఇద్దరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేయాల్సిన పని ఒకరు చేయాల్సి వస్తుందన్నారు. దీని వల్ల వనిభారం పెరుగుతుందన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం స్పందించాలని తమకు న్యాయంచేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చతికిలపడిన డబులింజన్ సర్కార్ దూసుకు పోవడం లేదు

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**కడప పెన్ పవర్ జూన్ 25 :** రాష్ట్రం లో డబులింజన్ సర్కార్ దూసుకు పోతున్నదని టిడిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదం, విడ్డూరం,అతిశయోక్తి అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అప్పుల్లో దూసుకు పోతున్న దని,అభివృద్ధిలో చతికిల పడిందని, అంకె వేసిందని ఎద్దేవా చేశారు. 2023- 24 లో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన గ్రాంట్ రు 34,698 కోట్లు కాగా 2024-25లో రూ.20,135 కోట్లు మాత్రమే వచ్చింది. అనగా రూ.14,563 కోట్లు తగ్గింది. సంజీవినీ లాంటి ప్రత్యేక హెూదా రాలేదు. రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ రాలేదు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మాణం కాలేదు. దుగరాజపట్నం ఓడ రేవు నిర్మాణం కాలేదు. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం గ్రాంట్ ఇవ్వలేదు.అప్పు తెచ్చుకోమని చెబుతోంది. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నత్త నడకన సాగుతోంది. 9,10 షెడ్యూల్ల లోని సంస్థలు రాష్ట్రానికి రాలేదు. విశాఖ, విజయవాడ మెట్రో రైల్లు రాలేదు. 2023-24 కంటే 2024 - 25 లో మూల ధన వ్యయం రు 4,413 కోట్లు తగ్గింది. ఒక్క ఏడాదిలోనే రు 1,58,604 కోట్ల అప్పు చేసింది.ఇది ఆల్ టైమ్ రికార్డు. జిఎస్టి వసూళ్లు అన్ని రాష్ట్రాల్లో పెరుగుతూ వుంటే మన రాష్ట్రంలో తగ్గుతూ వున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. రియల్ ఎస్టేట్ భారీగా పతనమైంది. విద్యుత్ చార్జీలు దూసుకు పోతున్నాయ్.సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,480 కోట్ల అదనపు భారం మోపింది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రం లో డబులింజన్ కూటమి ప్రభుత్వం అప్పుల్లో దూసుకు పోతోంది,అభివృద్ధిలో చతికిల పడిందని తులసి రెడ్డి అన్నారు.

**పవన్ వ్యాఖ్యలు అనుచితం :** విజయోత్సవ సభలో తొక్కి నార తీస్తాం లాంటి వ్యాఖ్యాలు పవన్ కళ్యాణ్ మాట్లాడడం అనుచితం. తమాషాగా వుందా కొడకల్లారా..... ప్యాకేజీ గీకేజి అంటే చెప్పు చూపిస్తూ పల్లు రాలగొడతా....అరేయ్ వెదవల్నారా.. చవటల్లారా.. ఒంటి చేత్తో వచ్చి మెడ పిసికి తొక్కి చంపేస్తా ..లాంటి మాటలు గతం లో కూడా పవన్ మాట్లాడారు.కొడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది పవన్ మాటల తీరు.ఇకనైనా పవన్ తన మాట తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోంది.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

### మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 25 :** రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు బుధవారం నాడు మండలంలోని జువ్వలేరు మరియు బుచ్చన్న పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు అలాగే రైతులు సాగు చేసిన పంటలను చీడపీడల నుండి కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు అలాగే పంటల బీమా పథకం కింద ప్రభుత్వం వరి, కంది, సజ్జ, నువ్వులు, మినుములు, పత్తి, ఎండుమిరప పంటలను అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు ఆయా పంటలకు భీమా చెల్లించేందుకు జూలై 31వ తేదీ వరకు ప్రభుత్వం గడువు విధించినట్లు వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి చెప్పారు అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం లో భాగంగా ఖరీఫ్ సీజన్ పంటలకు అవసరమైన భీమాను నమోదు చేయించుకునే రైతులు వాటికి సంబంధించిన పత్రాలను సేవా కేంద్రాల ద్వారా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి సూచించారు మండల ఉద్యానవన అధికారి బి ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో అమలు జరుగుతున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేశారు అలాగే పండ్ల తోటలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ వివరాలను కూడా ఆమె రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖల సహాయకులు షేక్ మౌలాలి, నాగూర్ బి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచాలి

### పాత బకాయిలు వసూళ్లకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, పెన్ పవర్ జూన్, 25 :** జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కమర్షియల్ ట్యాక్స్ శాఖ ఆధ్వర్యంలో.. జిల్లాలో జిఎస్టీ ఆదాయాన్ని పెంచడానికి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఆర్థిక వనరులను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని.. ఇందులో భాగంగా జిల్లాలో ఆదాయం పెంచడానికి సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 12,033 మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారన్నారు. జిల్లాలో ఏదైనా నూతన సంస్థ ఏర్పాటు చేస్తుంటే అందుకు తగిన సమాచారాన్ని అందజేయాల న్నారు. అలాగే జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని అందులో ఉన్న సిబ్బందికి ప్రొఫెషనల్ టాక్స్ లోకి వచ్చారా లేదా అనేది చూడాలన్నారు. ముఖ్యంగా వస్తువుల(గూడ్స్) కు సంబంధించి రూ.40 లక్షలు, కాంట్రాక్ట్ సర్వీసులకు సంబంధించి 20 లక్షల రూపాయలు దాటిన వారి వివరాలు తెలపాలన్నారు. జిల్లాలో పాత బకాయిలకు సంబంధించి పెండింగ్ ఉన్న వసూళ్లకు వెళ్లేటప్పుడు రెవెన్యూ, పోలీసు శాఖలతో సమన్వ యం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం మైనింగ్ లీజులు ఉన్నాయని వారి నుండి అందుకు తగిన జీఎస్టీ పన్ను వసూలు చేసేలా చూడాలన్నారు. ఒక కాంట్రాక్ట్ కు సంబంధించి రూ.2.5 లక్షలు దాటితే 1 శాతం సిజిఎస్టీ, 1 శాతం ఎస్జీఎస్టీ వసూలు చేయాలన్నారు. అదే విధంగా ప్రతి నెల 10వ తేదిలోపు జీఎస్టీ 7ఆర్‌ను ఫైల్ చేయాలని లేని యెడల ప్రతి రోజు వంద రూపాయలు చొప్పున సంబంధిత డిడిఓ నుండి వసూలు చేయడం జరుగుతోందన్నారు. అంతకుముందు వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ ఎం.సుధాకర్ రావు, డిప్యూటీ కమీషనర్ పి.సురేష్‌లు వాణిజ్య పన్నుల శాఖ విధి, విధానాలు, జీఎస్టీ నిర్వహణ, జీఎస్టీ ట్యాక్సేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల వాణిజ్య పన్నుల శాఖ 1 మరియు 2 సహాయ కమీషనర్లు లక్ష్మీ నాయక్, సుజిత, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, మున్సిపల్ కమీషనర్లు, ఎల్డిఎం, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి సీనియర్ నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం చేరిక



**కడప పెన్ పవర్ జూన్ 25 :** కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి తదితర నేతలు... తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాజంపేట టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి, జెడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి సుబ్రమణ్యం బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో సుబ్రమణ్యానికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సతీష్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, పుంగనూరు నేత శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ తరపున సుగవాసి సుబ్రమణ్యంకు సముచిత గుర్తింపు, స్థానం లభిస్తుందని నేతలు భరోసా ఇచ్చారు. వైఎస్ఆర్ సిపి సీనియర్ నేతలు మాట్లాడుతూ... "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే సామాన్యుని పార్టీ. కుల, మత, ప్రాంత వివక్షలకు అతీతంగా అన్ని వర్గాలను గౌరవించే పార్టీ. ఇందులో సీనియర్ నేతలకు గౌరవం ఉంటుంది, అభివృద్ధికి అవకాశాలు ఉంటాయి" అని తెలిపారు. సుబ్రమణ్యం లాంటి నేతల



చేరికతో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. సుగవాసి సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాడుతున్న వైఎస్ జగన్ గారి నేతృత్వంపై నాకు విశ్వాసం ఉంది. ప్రజల కోసం పనిచేసేలా, పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తాను. నాకు ఇక్కడ గౌరవం, అవకాశాలు ఉంటాయని నమ్మకం ఉంది" అని అన్నారు.

## ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ 2 జూన్ 25 :** ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అంటూ సంవిధాన్ హత్య దివస్ - 2025 (లాంగ్ లైవ్ డెమొక్రసీ)ను నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమర్జెన్సీపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ తిలకించారు (పరిశీలించారు.) అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వందనం చేశారు, మోర్ పవర్ టు డెమోక్రసీ, లాంగ్ లైవ్ డెమోక్రసీ, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1975 జూన్ 25 న దేశం లో ఎమర్జెన్సీ విధించిన సమయంలో దేశం కోసం జైళ్లకు వెళ్లి కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం జిల్లా నుంచి చిత్త శుద్ధితో ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొని, ఉద్యమలలో వారు అనుభవించిన కష్టలు వారి అనుభవాలను పెద్దలు కండ్లకు కట్టినట్టుగా ఒక సినిమా చూచిన విదంగా వివరించారని వీరికి సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు. ప్రతి సంవత్సరం జూన్ 25న సంవిధాన్ హత్య దినం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు.సంవిధాన్ హత్య దినం మనకు చరిత్ర ను గుర్తు చేయడమే కాదు భవిష్యత్ తరాలకు ఇది ఒక బోధనగా నిలుస్తుందని, మనం ప్రస్తుతం ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన బాధ్యత ను గుర్తు చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రజల స్వేచ్ఛ సమానత్వం న్యాయానికి పునాది వేసిన గొప్ప పత్రముగా నిలుస్తుంది అన్నారు. మా తాతగారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారాని, అదే స్ఫూర్తితో ఎమర్జెన్సీ సమయంలో కూడా ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్న వివరాలను చిన్నప్పుడు తాతగారి నుండి తెలుసుకోవడం జరిగిందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పి 4 విధానంతో పేద ప్రజల ఆదుకొని వారిని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్నారని, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎమర్జెన్సీ సమయంలో ఉద్యమాలలో పాల్గొన్న వారికి కొన్ని రాష్ట్రంలో పెన్షన్లు మంజూరు చేసియున్నారని సమావేశంలో పాల్గొన్న వక్తలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగిందని,

పెంచన్లు మంజూరుకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎమర్జెన్సీ సమయంలో జిల్లా నుంచి పాల్గొన్న వారిని జిల్లా కలెక్టర్ శాలువల తో సన్మానించారు. అంతకు ముందు జిల్లా వాసులైన పరుచూరి రమేష్, శ్రీరంగయ్య, సంధ్యావందనం బద్రీనాథ్, జగన్మోహన్ రావులు ఎమర్జెన్సీని సమయం లో వారు పోరాటాల ఎదుర్కొన్న కష్టాలు,వారి అనుభవాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డివిఈవో వెంకటరమణనాయక్, డిసిఓ అరుణకుమారి, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు వసంతలత, యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించాలి : ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 25 :** ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని తద్వారా ప్రమాదాలు నివారించవచ్చని ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల అన్నారు. బుధవారం స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయం నందు స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం అనంతరం వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉపరవాణ కమిషనర్ మాట్లాడుతూ స్కూల్ బస్సు డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిగపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కాకూడదని సూచించారు. వాహనాలు పూర్తిస్థాయిలో ఫిట్నెస్ కలిగి ఉండాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లతో వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరానికి స్కూల్ బస్సు డ్రైవర్లు 150మంది పాల్గొన్నారు. డ్రైవర్లకు బీపీ, షుగరు, ఊపిరితిత్తులు,కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే.రామచంద్రరావు, ఎల్.సురేంద్ర ప్రసాద్, జి.భాస్కరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ధర్మేంద్ర పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌లో వచ్చిన వినతలపై ప్రత్యేక దృష్టి సారించండి

### డిఆర్ఓ మోహన్ కుమార్



**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 25 :** పిజిఆర్ఎస్‌లో వచ్చిన వినతలపై ప్రత్యేక దృష్టి సారించండి డిఆర్ఓ మోహన్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన చాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో పి జి ఆర్ ఎస్ అమలపై సంబంధిత జిల్లా అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎమ్మార్వోలతో, సర్వేర్లతో పలు సూచనలు జారీ చేశారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే PGRS కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అనేక సమస్యలుస్వీకరించుచున్నామని సాధ్యమైన వాటిని పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాల్సి ఉంటుంద న్నారు. ప్రతి అర్జీని ఆమూలాగ్రం పరిశీలించి నాణ్యతతో వారి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. సమస్యల పరిష్కారం పై అర్జీ దారుల నుండి నేరుగా ప్రభుత్వం ఫీడ్బ్యాక్ ను సేకరిస్తోందని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గమనించి చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించా లన్నారు. అర్జీదారునికి తన సమస్య చెప్పుకోవడానికి అవకాశం కల్పించాలి. ఓపిగ్గా విని అధికారులు అతని సమస్యను అర్థం చేసుకోవాలి. చేయదగ్గ సమస్య అయితే చెయ్యండి. చేయలేనివి సమస్య అయితే తగిన కారణాలు లేదా ఎక్కడ అవుతుంది ఎప్పుడవుతుంది అని పిటీషనర్ కి ఓపికతో వివరించిన యెడల ఆ పిటిషనర్ సంతృప్తి చెందుతాడు. ఎక్కువ సమస్యలు రెవిన్యూ, సర్వే, పోలీస్ డిపార్ట్మెంట్, వివిధ సామాజిక బాధ్యత పెన్షన్లు, హౌసింగ్ పై, వినతులు అధిక శాతం వచ్చుచున్నాయని తెలిపారు, ప్రభుత్వ ప్రత్యేక చొరవతో పిజిఆర్ఎస్ కార్యక్రమం అమలు చేయుచున్నదని తెలిపారు. మీ డిపార్ట్మెంట్ కింద స్థాయి GRA పరిష్కరించిన అర్జీలు ను జిల్లా హెచ్ఓడి చేసే తప్పులను సరిదిద్దుకోవాలని HOD ఆడిట్ పెట్టడం జరిగింద PGRS ఫోర్టల నందు అప్లోడ్ చేసి అర్జీదారులకు ఎండార్స్మెంట్ ఇవ్వాలి. PGRS పై ఎటువంటి సందేహాలు ఉన్న సమస్యలు ఉన్న PGRS మానిటర్రింగ్ సెలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## జులై 9న మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సమ్మె



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 25 :** మధ్యాహ్న భోజనం పథకం కార్మిక సంఘం నాయకులు ఏ కుమారి ఎన్ లక్ష్మీదేవి టీ నర్సమ్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జులై 9వ తేదీన జరుగు జాతీయ సమ్మెలో గిద్దలూరు మండలం లోని వివిధ ప్రభుత్వ ఉన్నత , ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు.

కనీస వేతనం 26,000 ఇవ్వాలని , పని భద్రత కల్పించాలని ,మెనూ చార్జీలను ఒక పిల్లవాడికి 20 రూపాయలు ఇవ్వాలని, స్కూల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేయాలని ,ప్రమాదం భీమా కల్పించాలని, వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదం జరిగి ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ ఇతర ఏ స్వచ్ఛంద సేవ సంస్థలకు అప్పగించరాదని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, 12 నెలలకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని ,మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పైన రాజకీయ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నామన్నారు.

## అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 25 :** ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం ఉదయం విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, వర్చువల్‌గా అన్నీ జిల్లాల కలెక్టర్ల తో సమావేశమై పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్, వివిధ ప్రభుత్వ సంస్థలకు భూ కేటాయింపు, రీ సర్వే పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాల్లో ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వర కుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో నమోదు చేసుకోవాలి

**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 25 :** ఖరీఫ్ 2025 ప్రకాశం జిల్లాలో ఫసల్ భీమా యోజన పథకానికి నోటిఫేడ్ సంబంధించిన పంటలయిన వరి, కంది, సజ్జ,ఎండు మిరప, నువ్వులు,ప్రత్తి పంటలు లు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.మధుబాబు తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని చింతలపాలెం మరియు కొండబోయిన పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ 2025 లో ప్రకాశం జిల్లాలో నోటిఫ్ణి పంటలుగా వరి, కంది, సజ్జ, ఎండు మిరప, నువ్వులు పత్తి పంటలు ఎంపిక చేశారని,వరి పంటకి ఎకరాకి 860,కంది పంటకి 430/- సజ్జ పంటకి 156 ఎండు మిరప 4500 నువ్వులు 180 ప్రత్తి పంటకి 2100 రూపాయలు ఎకరానికి చెల్లించాలని తెలిపారు,ప్రీమియం చెల్లిం చవలసిన రైతులు రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల వద్ద పంట సాగు పత్రం తీసుకోని దానితో పాటుగా ఆధార్ కార్డు,పట్టాదారు పాసు పుస్తకం,బ్యాంకు పాసు పుస్తకం జెరాక్స్, ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకొని సిఎస్‌సి సెంటర్‌కి వెళ్లి ప్రీమియం చెల్లించాలని రైతులకు సూచించారు రసాయన ఎరువులు వాడకాని తగ్గించి సేంద్రియ ఎరువులు ఉపయోగించాలన్నారు.